

గొల్లపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలతో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



జగిత్యాలరూరల్: అంతర్గాంలో ఓటేసిన తర్వాత సిరాగుర్తును చూపుతున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్

# ఓటేసిన ప్రముఖులు



మెట్‌పల్లిలోని 215 పోలింగ్ కేంద్రంలో ఓటేసిన తర్వాత సిరా గుర్తును చూపుతున్న కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాణిపేట హైస్కూల్‌లో తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ



కోనరావుపేట మండలం మల్కపేటలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటేశారు. ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని బస్టాండ్ కాలనీ సమీపంలోని పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్ రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో, కోరుట్ల అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల మెట్‌పల్లిలోని 215 పోలింగ్ కేంద్రంలో తన తండ్రితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ జిల్లా కేంద్రంలోని పురాణిపేట హైస్కూల్‌లో, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గంగాధర మండలం బూరుగుపల్లిలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోనరావుపేట మండలం మల్కపేటలో, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత జగిత్యాల అర్బన్ మండలం గోపాల్‌రావుపేటలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**- జగిత్యాల, నవంబర్ 30**
**(నమస్తే తెలంగాణ)**



మల్యాల: పోతారంలో ఓటేసిన తర్వాత సిరా గుర్తును చూపుతున్న మంత్రి కేటీఆర్ పీఏ బండారు తిరుపతి, జడ్పీటీసీ రాంమోహన్‌రావు



గంగాధర మండలం బూర్గుపల్లిలో ఓటేసిన తర్వాత సిరా గుర్తును చూపుతున్న చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్, కుటుంబ సభ్యులు



జగిత్యాల అర్బన్ మండలం గోపాల్‌రావుపేటలో ఓటేసిన తర్వాత సిరా గుర్తును చూపుతున్నజగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత దంపతులు



మెట్‌పల్లి: ఓటు వేశాక సిరా ఇంకును చూపుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల సతీమణి దీప్తి, సోదరి సమత



వెల్గటూర్: బొంబాయి నుంచి వచ్చి వెల్గటూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కుటుంబ సభ్యులు



రాయపట్నంలో ఓటు హక్కు వినియోగించుకున్న పంచాయతీరాజ్ డిప్యూటీ సెక్రెటరీ అయేషా మస్రత్ ఖానమ్



కథలాపూర్ మండలం సిరికొండలో ఓటేసిన తర్వాత సిరా గుర్తును చూపుతున్న బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు రాధారపు సతీష్‌కుమార్

## బెహ్రాయిన్ నుంచి వచ్చి.. ఓటేసి

చాలా మంది పోలింగ్ రోజు సెలవు దినంగా భావించి ఇంట్లోనే ఉంటుంటే ఓ వ్యక్తి మాత్రం దేశాలు దాటి వచ్చేశాడు. కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన రాధారపు సతీశ్‌కుమార్ బెహ్రాయిన్ దేశంలో ఉంటున్నాడు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం బెహ్రాయిన్ దేశం నుంచి వచ్చి గురువారం సిరికొండలో ఓటేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, వజ్రాయుధంలాంటిదని చెప్పారు.

*– కథలాపూర్, నవంబర్ 30*